# కర్నూలు । నంద్యాల
# వార్త

11 జనవరి , 2024 గురువారం పేజీలు 4


## కర్నూల్లో బీసీ ఐక్యత చాటిచెప్పాలి

**- టీడీపీ ఇంచార్జీ టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటి, జనవరి 10, ప్రభుతవార్తః**
కర్నూలులో వాడ వాడలో వున్న బీసీల్లో చైతన్యం తీసుకురావాలని కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్యఇన్‌లో జయహో బీసీ కార్యక్రమంపై టీజీ భరత్ అధ్వర్యంలో కర్నూలు నియోజకవర ్గం బీసీ నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈసమావేశంలో జయహో బీసీ కార్యక్రమం కార్యచరణపై చర్చించారు. ఈసందర ్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అన్నారు. పార్టీ అవిర్భావం నుండి బీసీలకు తగిన గుర్తింపు ఉందన్నారు. టిడిపి హయాంలో బీసీలకు జరిగిన మేలుతో పాటు ప్రస్తుతం బీసీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తయ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతి వృత్తులకు అదరణ కింద రాయితీపై పరికరాలు అందించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. బిసిలు బలహీనులు కాదని బలవంతులన్నదే తమ పార్టీ సిద్దాంతమని టీజీ పేర్కొన్నారు. కర్నూలులో ఉన్న బీసీలందరు ఏకం కావాల్సిన సమయం అసన్నమయిందన్నారు కర్నూలులో తన తండ్రి టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు కర్నూలును ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆయన హాయాంలో ప్రజల కోసం నగరంలో 24 కమ్యూనిటి హాల్స్ కట్టించారన్నారు. అధికారంలో లేకపోయినా తమ టీజీవి గ్రూప్స్ తరుపున ప్రజలకు సేవచేస్తున్నామన్న విషయాన్ని నాయకులు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వం ్యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస మూర్తి, నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, స్టేట్ బిసి సెల్ అర్గనైజింగ్ సంజీవలక్ష్మి, శివరాజ్, కార్పొరేటర్ పరమేష్, సీనియర్ బిసి నాయకులు సత్రం రామకృష్ణుడు, తిరుపాల్ బాబు, దాశెట్టి శ్రీనివాసులు, రాంబాబు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారుల జీవన ప్రమాణాలు పెంపొందించండి

**- సాఫాయి కర్మచారుల జాతీయ కమిషన్ సభ్యులు డా.పి పి వవ**



**నంద్యాల, జనవరి 10, ప్రభుతవార్త ప్రతినిధిః**
సఫాయి కర్మచారుల జీవన ప్రమాణాలను పెంపొందించడంతో పాటు వారి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు అన్ని చర ్యలు తీసుకోవాలని సఫాయి కర్మచారుల జాతీయ కమిషన్ సభ్యులు డా. పి పి వవ జిల్లా యంత్రగానికి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్ స హాల్‌లో సఫాయి కర్మచారుల కోసం జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న పథకాలపై మున్సిపల్ కమిషనర్లు కార్మికశాఖ సంబంధిత అధికారులు, కమిషన్ సభ్యులు సమీక్షించారు. ఈసమావేశంలో జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డి. జాతీయ సఫాయి కర్మచారుల కమిషన్ మెంబరు అడ్వయిజర్ గిరిధర్, మెంబర్ కో-ఆర్డినేటర్ సందీప్ చరణ్, డిఆర్వో పుల్లయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిషన్ సభ్యులు డా. పిపి వవ మాట్లాడుతూ....

2లో

## టీడీపీ జనసేనతో.. బీజేపీ పొత్తు ఉంటుందా..!?

- పొత్తు కుదిరితే ఆదోని సెగ్మెంట్ బిజెపికి వెళుతుందా..
- తెరపైకి సరికొత్త రాజకీయ సమీకరణాలు

**రాష్ట్రంలో రాజకీయాలు అనేక మలుపులు తిరుగుతున్నాయి. అధికార పక్షం నుండి చాలామంది నేతలు రాజీనామాలు చేసి బయటకు వస్తున్న పరిణామాలు కనిపిస్తున్నాయి. స్వపక్షంలో తలనొప్పులతో అధికార పక్షం సతమతమవుతుంది. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి-జనసేనతో బిజెపి కలిసి నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార వైసిపిని అడ్డుకోవడానికి ప్రధాన ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ప్రధాన ప్రతిపక్షాలైన టిడిపి,జనసేన,బిజెపి అధిష్టాన పెద్దలు కూటమిగా ఏర్పడే విషయమై చర్చలు చేస్తున్నట్లు సమాచారం. దాదాపు బిజెపి పార్టీ టిడిపి,జనసేనతో కలిసి వెళ్లేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పొత్తుల సంగతి ఎలావున్నా జిల్లా పశ్చిమప్రాంతమైన ఆదోనిలో మాత్రం రసవత్తరంగా మారనుంది. మొన్నటివరకు టిడిపి,జనసేన సార్వత్రిక ఎన్నికలకు కలిసి వెళ్లే క్రమంలో ఆదోని సెగ్మెంట్ సీటు జనసేన ఇంచార్జ్ మల్లప్పకు ఖాయమనే ధీమాతో ఆ పార్టీ శ్రేణులు వున్నారు. అయితే ప్రస్తుతం బిజెపి పొత్తులోకి రావడంతో ఆదోని అసెంబ్లీ సీటు బిజెపికి దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.**

• వివరాలు 2లో



ఆదోని, ప్రభాతవార్త :

## వైసీపీకి..కర్నూలు ఎంపీ గుడ్‌బై..!

**ఎంపీ సీటు ఇవ్వకపోవడమే కారణం..!**



: మంత్రి గుమ్మనూరుకు కర్నూలు ఎంపీ సీటు
: బీసీలకు ప్రాధాన్యత లేదనే విమర్శ

**కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :**
వైఎస్ఆర్‌సీపీకి కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ రాజీనామా చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో స్పీకర్ ఫార్మెట్‌లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. అసలు వైఎస్సార్‌సీపీలో బీసీ నాయకులకు ప్రాధాన్యత లేదని విమర్శలు గుప్పించాడు. బుధవారం ఆయన అమరావతి నుంచి ఈ ప్రకటన చేశారు. సంజీవ్ కుమార్‌ను ఇటీవల వైసీపీ అధినాయకత్వం కర్నూలు పార్లమెంటు స్థానం ఇన్చార్జి పదవి నుంచి తప్పించింది. ఈ కారణంగానే ఆయన మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. వైసీపీలో చేపట్టిన ఇన్ ఛార్జ్‌ల మార్పుల్లో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాంను ఈసారి ఎంపీగా పంపాలని సీఎం జగన్ నిర్ణయించారు. దీంతో సిట్టింగ్ ఎంపీగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్‌కు మొండిచేయి తప్పదని తేలిపోయింది. దీనిపై సీఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సంజీవ్ కుమార్ ఎంపీ పదవితో పాటు, పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కర్నూలు జిల్లాలో చేపడుతున్న మార్పుల్లో మంత్రి గుమ్మనూరు జయరాంకు ఈసారి టికెట్ కష్టంగా మారింది. అయితే కర్నాటకలో మంత్రిగా ఉన్న నాగేంద్రకు సోదరుడైన జయరాం అక్కడి నుంచి లాబీయింగ్ చేయించుకుని ఎంపీ సీటు ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నాగేంద్రకు బద్ధశత్రువైన కర్నాటక బీజేపీ మాజీ మంత్రి శ్రీరాములు ఈసారి జయరాంకు ఎంపీ టికెట్ దక్కకుండా పట్టుబట్టినట్లు కూడా తెలుస్తోంది. ఈ పోరులో సీఎం జగన్ జయరాంకు ఎంపీగా సీటు ఖరారు చేసినట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రస్తుతానికి గుమ్మనూరు పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జిగా ఎంపికయ్యారు. ఇక ఎంపీ సీటు కూడా అయనకేనని పార్ట ీ చెప్పకనే చెబుతోంది. దీంతో సంజీవ్ కుమార్‌కు అవకాశం లేకుండాపోయింది.

తన నిర్ణయంపై డాక్టర్ సంజీవ్ కుమార్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. జగన్‌ను కలవడానికి ఫోన్ చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోలేదని ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు పెద్దపీట వేస్తామంటారు కానీ.. అది చేతల్లో ఉండదన్నారు. తన అనుచరులు, మద్దతుదారులు, బంధువర్గంతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. బుధవారం ఉదయమే వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఇంకా ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన సన్నిహిత వర్గాలతో చర్చించిన తర్వాత భవిష్యత్ గురించి ఆలోచిస్తానని చెప్పారు. మరో 10, 20 ఏళ్లు రాజకీయాల్లో కొనసాగాలని కోరుకుంటున్నానని, తన ఆలోచనలను ప్రజల కోసం ఉపయోగించాలన్నదే తన కోరిక అని డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.
ఇటీవల విజయసాయిరెడ్డి అపాయింట్ మెంట్ కోరితే దొరకలేదన్నారు. విజయవాడ వచ్చి నాలుగు రోజులైందని, ఇక ఎక్కువ రోజులు వేచి చూడడం బాగుండదని భావించానని, మనసులో ఉన్నది చెప్పేయడం మంచిదని నిర్ణయించుకుని ఈ వివరాలు తెలుపుతున్నానని సంజీవ్ కుమార్ చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారంలో తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. కర్నూలు పార్లమెంటు....

• వివరాలు 2లో

## ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడిని ఎంచుకోవాలి

**- కేంద్ర సహాయ మంత్రి ఎస్పీసింగ్ బగేల్**

**నందవరం, జనవరి 10, ప్రభాతవార్తః**
గ్రామాలు, దేశం అభివృద్ధి చెందాలన్న దేశ ప్రజలు బాగుపడాలన్నా ప్రజాశ్రేయస్సు కోరే నాయకున్ని ఎన్నుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యపాల్ బగేల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన నందవరంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అయన పరిశీలించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సుమారు 55 కోట్ల మంది బ్యాంకులో ఎలా ఉంటాయో చుసుకున్న దాఖలు లేవన్నారు. ప్రతి నిరుపేదలను బ్యాంకులకు వెళ్లి అకౌంటు ఓపెన్‌చేసుకోమన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఏలనగా మాట్లాడారని ప్రజలు దీన్ని గుర్తించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నుండి అందుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రజలు గుర్తించి నీతి నిజాయితీగా పనిచేసే ప్రభుత్వాలను ఎంచుకోవాలన్నారు. ప్రజలు కులాలు మతాల పేరుతో విడిపోకుండా అభివృద్ధి అకాంక్షగా దేశ సమగ్రత లక్ష్యంగా తమ నేతలను ఎన్నుకోవాలని కోరారు. కేంద్రంలో ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తరువాత దేశ భద్రతను ప్రతిష్టను ఎంతగానో పెంచారన్నారు. దేశంలో మరోమారు బిజెపి అధికారంలోకి రావాలన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ స్థానిక మండల వైసీపీ అధ్యక్షుడు జే శివారెడ్డి గౌడ్ ఏర్పాటుచేసిన సభకు జిల్లాయంత్రాంగం ఆయన





కృతజ్ఞతలు తెలిపారు.జడ్పీ సిఈఓ నాసారా రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిఆర్‌బిఎస్‌సి రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డిఈఓ రంగారెడ్డి, డిఆర్‌డిఏపిడి సలీంబాషా, డిఎంహె చ్ఓ రామగిడ్డయ్య, డిఈ లక్ష్మణ్‌కుమార్, వివిధ శాఖల అధికా రులు, విఓఏలు శారద, ఆదిలక్ష్మి, మహాలక్ష్మి,ఆనంద్, త్రివేణి, భాగ్యమ్మ, నాగరత్నమ్మ, గాయత్రి,గిరిజ తదితరులు పాల్గొన్నారు.





## కొత్తకోట సచివాలయంలో.. సమస్యల తిష్ఠ..!

- సచివాలయంలో ప్రజలకు అందని సేవలు
- పనిచేయని ప్రింటర్, యూపీఎస్‌లు
- సచివాలయంలో మౌలిక సదుపాయలు కరువు
- పట్టించుకోని అధికారులు.. ఇబ్బందుల్లో ప్రజలు

**సిబెళగల్,జనవరి10, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలకు సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆశయాలకు కొత్తకోట గ్రామ సచివాలయం ఆమడ దూరంలో ఉంది.వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రజలకు సేవలను అందించేందుకు అవసరమైన కనీస సామాగ్రి (యూపీఎస్‌లు, ప్రింటర్) వంటి పనిచేయక నెలలు గడుస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపడంలేదంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.
**సచివాలయంలో మౌలిక సదుపాయలు కరువు :** గ్రామ సచివాలయానికి వచ్చే ప్రజలకు కనీస అవసరాలైన తాగునీటి సదుపాయం కరువైంది. సచివాలయంలో మంచినీళ్ల లేక పలు పథకాల లబ్దిదారులు,గ్రామస్థులు,సచివాలయ ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారు.కొన్ని సందర్భాల్లో మంచినీరు లేక సచివాలయానికి వచ్చేవారు అస్వస్థతకు గురవుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు.ఈ విషయమై మండల అధికారులకు,స్థానిక ప్రజాప్రతినిధులకు సచివాలయ ఉద్యోగస్థులు తెలిపినప్పటికి వారిలో ఎలాంటి చలనంలేదంటూ వాపోతున్నారు.
**సమస్యలు ఏకరువుపెడుతున్న ఉద్యోగులు :** కాగా గ్రామ సచివాలయంలో పలు సమస్యలతో ప్రజలు, సచివాలయానికి వచ్చి ఉద్యోగులను పరిష్కరించాలని కోరితే సచివాలయాల్లో నెలకొన్న అంతర్గత సమస్యలతో ఉద్యోగులు ప్రజల సమస్యలను తీర్చలేని పరిస్థితి నెలకొంది. అయితే ప్రజలు ఉద్యోగులను నిలదీస్తూ ప్రతినిత ్యం అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఏమిచేయలేని పరిస్థితిలో ఉన్న ఉద్యోగులు అనవసరంగా మాట పడాల్సి వస్తుందంటూ ఆవేదన చెందుతున్నారు. సచివాలయంలో మంచినీరు లేకపోవడంతో తాగునీరు మరియు వ్యక్తిగత అవసరాలు తీర్చుకునేందుకు బయటి ప్రాంతాలను ఆశ్రయించాల్సి వస్తుందంటూ వారు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ చూపి సచివాలయ సేవలను ప్రజలకు అందేలా సచివాలయ సిబ్బందికి సమస్యలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ధైర్యాన్ని కోల్పోవద్దు.. మేమూంటాం..!

**- టీడీపీ అండగా ఉంటుంది : నారా భువనేశ్వరీ**

**నందవరం, జనవరి 10, ప్రభుతవార్తః**
తెలుగుదేశం పార్టీర జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మీ కుటుంబ పెద్దను కోల్పోయారు. మీకు టీడీపీ అధినేత చంద్రబాబు కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటారు ధైర్యాన్ని కోల్పోకండి అని ఆయన సతీమణి నారా భువనేశ్వరీ భరోసా ఇచ్చారు. నిజం గెలవాలని యాత్రలో భాగంగా బుధవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో మాచాపురం, ముగతి గ్రామాల్లో ఆమె పర్యటించారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బిటి నాయుడుతో కలిసి చంద్రబాబు అరెస్టు సమయంలో తీవ్ర మనోవేధనకు లోనై మాచాపురం గ్రామానికి చెందిన మృతుని భార్య శంకరమ్మ, ముగతి గ్రామానికి చెందిన మృతుని భార్య లలితమ్మ కుటుంబాలను ఆమె పరామర్శించారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మీకుటుంబ సభ్యులుగా మమ్ములను భావించాలన్నారు. అనంతరం రూ.3 లక్షల ఆర్థికసాయం చెక్కులను ఆ కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో పూలచింత మటపీఠాధిపతి బండే గురుస్వామి, కాసిం వలి, నాగరాజు గౌడ్, పుష్పావతి, గురురాజరావు దేశాయ్, మాచాపురం నాయకులు నడిపి పీరసబ్ వలి, పలు గ్రామాల నాయకులు టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## నంద్యాలలో కాల్‌మణి.. దారుణం..!

- వేధింపులు తాళలేక కాంట్రాక్టు కార్మికుడు రైలుకిందపడి ఆత్మహత్య
- తన మరణానికి కారణం మాజీ కౌన్సిలర్ కన్నమ్మ అంటూ.. సెల్ఫివిడియోలో అవేదన

**నంద్యాల క్రైం, జనవరి 10, ప్రభాతవార్తః** నంద్యాల్లో కాల్‌మణి దారుణం అధిక వడ్డీ వేధింపులకు వ్యక్తి బలయ్యారు. మంగళవారం రాత్రి నూనెపల్లె మారుతినగర్‌కు చెందిన హరికృష్ణ (40) అనే కాంట్రాక్టు కార్మికుడు రైలుపట్టాలపై పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్లితే హరిజనవాడకు చెందిన మాజీ కౌన్సిలర్ కన్నమ్మతో రూ.3 లక్షలు రూ.10 వడ్డీ చొప్పున అగ్రిమెంటు చేసుకున్నారు. అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. మాజీ కౌన్సిలర్ కన న్నమ్మ వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు మరణవాగ్మూలంలో కనబరిచారు. ఆత్మహత్య ఘటనపై మున్సిపల్ కాంట్రాక్టు కారి ్మక సంఘాలు భగ్గుమన్నాయి. హరికృష్ణ ఆత్మహత్యకు కారణమైన వడ్డీ వ్యాపారి కన్నమ్మను కఠినంగా శిక్షించాలని ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. హరికృష్ణ కాంట్రాక్టు కార్మికుల





సమ్మెవల్ల వడ్డీ చెల్లించలేనని కన్నమ్మతో వాపోయారు. అందుకు కన్నమ్మ ఆత్మహత్యచేసుకునేవిధంగా మాటలు మాట్లాడారు. దీంతో ఆ వేధింపులు తాళలేక ఆత్మహత్యచేసుకున న్నట్లు జిఆర్‌పీ ఎస్ఐ జిలాని తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

**సిబెళగల్,జనవరి10,ప్రభాతవార్త:**
సిబెళగల్ మండలంలోని బ్రాహ్మణదొడ్డి,పోలకల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను కరూ ్నలు డీఎస్పీ విజయశేఖర్ బుధవారం పరిశీలించినట్లు ఎస్ఐ మన్మదవిజయ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలతో డీఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని అలాగే గ్రామాల్లో ఘర్షణలు పడకుండా కలిసిమెలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రజల ప్రశాంత జీవనానికి ఎవరైనా ఆటంకం కలిగిస్తే అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి సమాచారం స్థానిక పోలీసులకు అందజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.డీఎస్పీ వెంట ఎస్ఐతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## సేంద్రియ వ్యవసాయంతో ప్రకృతి, పశుసంపద పరిరక్షణ

**జూపాడుబంగ్లా, జనవరి 10,ప్రభాతవార్త**
సేంద్రియ వ్యవసాయంతో ప్రక ృతి,పశుసంపద పరిరక్షించబడతాయని టిటిడి ఈఓ ధర్మారెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రక ృతి వ్యవసాయంపై బుదవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ సహజ పద్దతిలో చేసే వ్యవసాయానికి ప్రక ృతి పులకించి పోతుందన్నారు. ఈ సందర్భంగా గోఆధారిత వ్యవసాయంతో ప్రక ృతి వ్యవసాయానికి ఉన్న అనుబందాన్ని వివరించారు. రసాయన ఎరువులు పురుగుమందులతో భూమి ఉత్పాదక శక్తి తగ్గిపోతుందని, భూ పరిరక్షణ కోసం గోఅదారిత వ్యవసాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటి వైస్ చైర్మెన్,ఎక్స్ అఫిసియో సెక్రటరీ విజయకుమార్ మాట్లాడుతూ ప్రకృతికి అనుకూలంగా చేసే వ్యవసాయాన్ని ప్రక ృతి వ్యవసాయమని అంటారన్నారు. ప్రక ృతి వినాశనానికి కారణం అవుతున్న ఎరువులు వినియోగాన్ని తగ్గించాలని, వాటితో పర్యావరణానికే కాకుండా మనవాళి మనుగడకు కూడా నష్టం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పశు సంపదకు అత్యంత ప్రాధాన్యత ఉందని, దీంతో పంటలు కూడా ఆశించిన స్థాయిలో పెరుగుతాయన్నారు. ప్రక ృతి వ్యవసాయంతో నేల సారవంతం పెరిగి తెగుళ్లను నియంత్రించదానికి ,కృత్రిమ పురుగు మందులు, కలుపు సంహారకాలు, ఎరువుల వాడకాన్ని పూర్తిగా నివారిస్తుందన్నారు. ప్రక ృతి



పర్యావరణానికి వర్ష సంపదకు, పశు సంపదకు మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగమైన సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. పంటలకు సోకే ఛీడపీడల నివారణకు రసాయన పురుగు మందులకు బదులు పొలాల్లోనే ఖర్చు లేకుండ ఘన,ద్రవ జీవామ ృతాలు తదితరాలను తయారు చేసుకుని పంటలకు వాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నరేంద్రారెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, మహిళా ఎఫ్‌పిఓ ఎగ్జిక్యూటివ్ రాజేంద్రప్రాద్ ,క ృషి విజ్ఞా కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య, ఆదినారాయణ, బాలరాజు, కెవికె అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్‌కుమార్, ఏఓ క ృష్ణారెడ్డి, ఎపిఎం అంబమ్మ, మాజీ మండల అధ్యక్షుడు మందడి వెంకట రమణారెడ్డి, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, వైకాపా నాయకులు హేమశేఖరెడ్డి,మాజీ సొసైటీ చైర్మెన్ ఈదుల నారాయణ రెడ్డి, ఈదుల ఈశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారుల జీవన ప్రమాణాలు పెంపొందించండి

**(మొదటి పేజీ తరువాయి ) :** మున్సిపాలిటిలో పనిచేసు_న్నర సఫాయి కర్మచారుల ప్రభుత వ్వం ప్రకటించిన కనీస వేతనాలు అందజేస్తు వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. సఫాయి కర్మచారులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు కల్పించడంతో పాటు వారి సమస్యపై సమావేశాలు నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులను లెవనెత్తిన అంశాల్లో లోపాలను సరిదిద్ది ఆమేరకు ఏర్పాట్లు చేసేందుకు ప్రతే ్యక చొరవ తీసుకోవాలన్నారు. జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గృహాలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్లను అదేశించారు. సఫాయి కర్మచారుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ శాశ్వత సఫాయి కర్మచారుల తరహాలోనే అవుట్‌సోర్సింగ్, సఫాయి కర్మచారులను కూడ గుర్తించి అన్నిసౌకర్యాలు అందించాలని కోరారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి మంజులవాణి, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ తదితరులు పాల్గొ_న్నారు.

## వైసీపీకి..కర్నూలుఎంపీ గుడ్‌బై..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పరిధిలో గడిచిన నాలుగునరేళ్లుగా అనుకున్న విధంగా అభివృద్ధి చేయలేకపోయానని చెప్పారు. నాలుగేళ్లలో రెండుసార్లు మాత్రమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి సమస్యలు వివరించే అవకాశం వచ్చిందని సంజీవ్ కుమార్ విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడితే ఎమ్మెల్యేలు చూసుకుంటారని ఆయన చెప్పారని అన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తన పరిధిలో తాను చేయగలిగిన కార్యక్రమాలు చేశానని సంజీవ్ కుమార్ చెప్పారు. కానీ అనుకున్నన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయలేకపోయానని అన్నారు. తనకు ఈసారి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయడానికి అవకాశం ఉందో లేదో తెలియదని చెప్పారు. వేరే వ్యక్తికి టికెట్ ఇస్తారని తెలిసిందని అన్నారు. పార్టీ నుంచి తనకు ఎలాంటి నేరుగా సంకేతాలు ఇవ్వలేదని సంజీవ్ కుమార్ తెలిపారు. అయినప్పటికీ తన భవిష్యత్ కార్యాచరణ గురించి ఓ నిర్ణయం తీసుకుంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు, సన్నిహితులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తాను వృత్తిరీత్యా డాక్టర్‌నని అన్నారు. 25 వేల ఆపరేషన్‌లు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన డాక్టర్‌నని చెప్పారు. రాబోయే రోజుల్లో డాక్టర్‌గా ఉండాలా? ప్రజాప్రతినిధిగా ఉండాలా? అనే విషయాన్ని నియోజకవర్గ ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. నియోజకవర్గ ప్రజల అభిమానం మేరకే తాను నడుచుకుంటానని చెప్పారు. తాను పార్టీలోకి వచ్చేటప్పుడు ఎవరి అనుమతులు తీసుకుని రాలేదని, ఇప్పుడు వైసీపీని వీడేటప్పుడు కూడా ఎవరి అనుమతులు తనకు అవసరం లేదని అన్నారు. ఏదిఏమైనా సంజీవ్‌కుమార్ రాజీనామాతో కర్నూలు జిల్లా వైసీపీ పార్టీలో తుపాన్ రేగింది. ఎప్పుడు ఎవరి సీటు ఎమవుతుందోననే చర్చ జరుగుతోంది.

## టిడిపి-జనసేనతో బిజెపి పొత్తు ఉంటుందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తెదేపా సీనియర్ నాయకుడు మీనాక్షినాయుడు చివరిసారిగా సీటు దక్కించుకుని పోటీలో ఉండాలని శతవిధాల చేస్తున్న ప్రయత్నాలకు ప్రతిపక్షాల కూటమి దెబ్బకొట్టేలా కనిపిస్తుంది. అంతేకాక తెదేపాలోని అసంతృప్తి వర్గం మదిరె భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్ప, గుడిసె కృష్ణమ్మ, రవూఫ్‌లు సైతం పార్టీ టికెట్ కోసం శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఆది నుండి మీనాక్షి వర్గం తమనేతకే సీటు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ వస్తున్నారు. అయితే ప్రతిపక్షాల త్రిముఖ కూటమిలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయో వేచిచూడాల్సి ఉంది. ఇదిలావుంటే ప్రస్తుతం బిజెపి పొత్తు కుదిరితే ఆదోని అసెంబ్లీని దకి ్కించుకోవాలని ఆ పార్టీ సీనియర్ నేతలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. కునిగిరి బ్రదర్స్ బిజెపిలో తమవంతు పాటుపడుతూ జిల్లా అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. బిజెపి సీనియర్ నేతలుగా విట్టారమేష్, ప్రకాష్‌జైన్, మలేకర్ శ్రీనివాసులు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పార్టీ తరుపున పోటీకి వీరందరు పోటీపడే అవకాశం కనిపిస్తుంది. ప్రధానంగా ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టారమేష్ అభ్యర్థిత్వాన్ని బిజెపి అధిష్టానం పరిశీలనలో పెట్టినట్లు తెలుస్తుంది. ఈయన పారిశ్రామికవేత్తగా నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగివున్నారు. పేదవిద్యార్థుల చదువులకు, క్రీడాకారుల అభ్యున్నతికి తనవంతు ఆర్థిక చేయూత అందిస్తూ అండగా నిలుస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ విట్టారమేష్‌కు బంధువర్గం కావడం కలిసొచ్చే మరో అంశంగా చెబుతున్నారు. పార్టీలోని ఇతరులు సైతం ఎవరికి వారు సీటు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యం ఎటు తిరిగి ఎటు వెళుతుందో విశ్లేషణలకు అందడం లేదు. అలయన్స్‌లో టికెట్ ఎవరికి ఇస్తే గెలుపు తథ్యమనే అంశమై టిడిపి, బిజెపి, జనసేనల అధినేతలు ఆ దిశగా విస్తృతంగా చర్చిస్తున్నట్లు సమాచారం. ఆర్థికంగా ఆర్యవైశ్యులు నియోజకవర్గంలో బలంగా ఉండడం ప్రధానంగా ముస్లిం మైనార్టీ వర్గాలతో ఉన్న సత్సంబంధాలు తనకు కలిసొచ్చే అంశంగా విట్టారమేష్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులు ఎలా కుదిరి ఎలా చెదురుతాయో ఎవరికి ఎలాంటి రాజకీయ అవకాశాలు కలుగుతాయో వేచిచూడాలి మరి..!

## కార్తిక్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**వెలుగోడు, జనవరి 10, ప్రభాతవార్త:** మండలంలో సంక్రాంతి సంభరాలలా జరుగుతున్న కార్తిక్ ప్రీమియర్ లీగ్‌ను శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా కార్తిక్‌రెడ్డి ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గత 25 సంవత్సరాలుగా క్రీడా ప్రాంగణం లేక క్రీడాకారులు అవస్థలు పడుతుంటే తన ప్రోత్సాహంతో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేశానన్నారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్టులను ఆయన అందజేశారు. అలాగే క్రికెట్‌లో గెలిచిన క్రీడాకారులను ఆయన అభినంధించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలు ప్రారంభం

**మంత్రాలయం, జనవరి 10, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రీడాపోటీలు బుధవారం ప్రారంభమయా ్యయి. ఎంపిడిఓ మణిమంజరి ఆధ్వర్యంలో ఈ పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు ప్రారంభమయ్యాయి. జ్యోతి ప్రజ్వలనచేసి ఈ పోటీలను అధికారులు ప్రారంభించారు. మండలస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికవుతారని ఎంపిడిఓ తెలిపారు. కాబట్టి క్రీడాకారులు క్రీడాస్పూర్తితో పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ చంద్రశేఖర్, ఎంఈఓ మొయినుద్దీన్, సర్పంచ్ భీమయ్య, ఉప సర్పంచ్ పరమేష్, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, ఏపిఎం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఊరి దేవరా..మము కావురా..

**దుద్ది/కోల్మాన్‌పేట/జుమ్మలదిన్నె(కోసిగి), జనవరి 10, ప్రభాతవార్త :** ఊరు చల్లంగా ఉండాలని ఎలాంటి కష్ట, నష్టాలు కలుగుకుండా చూడాలని కోరుతూ పలు గ్రామాల్లో ఊరి దేవరను గ్రామస్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా చేసారు.. ఈ ఊరి దేవరల ఉత్సవాలకు కోసిగి మండల వైకాపా ఇంచార్జి మురళీమోహన్‌రెడ్డి ప్రత్యేకంగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.. బుధవారం మండల పరిధిలోని దుద్ది, కోల్మాన్‌పేట, జుమ్మలదిన్నె గ్రామాల్లో ఊరి దేవర మారెమ్మ దేవతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.. ముందుగా దుద్ది గ్రామంలో వెలసిన మారెమ్మ దేవతను సందర్శించుకుని అనంతరం కోల్మాన్‌పేటలోని మారెమ్మ అవ్వ దేవతను, జుమ్మలదిన్నె గ్రామాల్లో వెలసిన మారెమ్మ దేవతలకు చేస్తున్న ఉత్సవాలల్లో మురళీమోహన్‌రెడ్డితో పాటు కోసిగి ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు నాడుగేని నరసింహులతో కలసి ఆయన ఉత్సవాల్లో పాల్గొన్నారు.. అనంతరం దేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.. ఈ సందర్బంగా గ్రామ పెద్దలు, ఆలయ సభ్యులు మురళీమోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, దుద్ది నాయకులు రామలింగ, నాగేష్, వీరేష్, ముత్తన్న, కోల్మాన్‌పేట నాయకులు హనుమంతు, రమేష్, ఉప్పలపాటి అర్జున్, బొంబాయి బాబు, సహదేవ, మారెప్ప, జుమ్మలదిన్నె నాయకులు పాండుస్వామి, రామయ్య, నాగమ్మ, సిద్దరామ, క్రిష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం - జెడ్పీ చైర్మన్

**కొలిమిగుండ్ల, జనవరి10, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకుని ఆడాలని జెడ్పీ చైర్మన్ సూచించారు. మండలస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గస్థాయి క్రీడలకు ఎంపిక చేస్తారన్నారు. నియోజకవర్గ స్థాయిలో పోటీల్లో గెలుపొందిన క్రీడా విద్యార్థులకు నగదు బహుమతులు, ట్రోఫిలను అందజేస్తారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని జెడ్పీ చైర్మన్ అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని భావించిన ప్రభుత్వం వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా వేల కోట్ల నిధులతో పాఠశాలల రూపురేఖలను మార్చడం జరిగిందని జెడ్పీ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సాయికృష్ణ, తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్, వీఆర్వో ప్రసాదరెడ్డి, వైసీపీ యువనాయకులు పేరం నందకిషోర్‌రెడ్డి, పేరం బయ్యపురెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, కామిని గోపాల్‌రెడ్డి, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుభారతి లో దుకాణాల నిర్వహణకు వేలంపాట

**కొత్తపల్లి, జనవరి10, ప్రభాతవార్త :** మండలంలోని కొలనుభారతి పుణ్యక్షేత్రంలో దుకాణాలు నిర్వహించేందుకు ఈ నెల 12న వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మోహన్ తెలిపారు. కొలనుభారతి క్షేత్రంలో హోటల్, గాజులు, బొమ్మలు, సీతలపానీయాలు, పండ్లు, అమ్మవారి పోటోల విక్రయాల దుకాణాలు నిర్వహించేందుకు రూ. 2వేలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనవచ్చున్నారు. 12న ఉదయం 11 గంటలకు వేలంపాట ప్రారంభమవుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం శారీరక ధృఢత్వం సాధ్యం - సీఐ ప్రీతమ్‌రెడ్డి

**బేతంచెర్ల, జనవరి10, ప్రభాతవార్త:** క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వం సాధ్యమవుతుందని సీఐ ప్రీతమ్‌రెడ్డి, ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక శేషారెడ్డి హైస్కూల్ ఆవరణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను వారు ప్రారంభించారు. అనంతరం సిహెచ్ చలంరెడ్డి, ప్రీతమ్‌రెడ్డిలు క్రికెట్ బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో _ని యువతలో దాగివున్న క్రీడ ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులు, యువతకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేందుకు చేయూతనిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ముర్తుజావలి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్_లు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రధాన మంత్రి కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం పారిశుద్ధ్య కార్మికులు పట్టరు

**- ఆర్టీఐ ఉద్యమకారుడు హనుమంతరెడ్డి**

**బేతంచెర్ల, జనవరి10, ప్రభాతవార్త:** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సైతం పారిశుద్ధ్య కార్మికులు చేసే పని వెలకట్టలేనిదని కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్నా కనీస వేతనం ఇవ్వాలని 16 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టడంలేదని సమాచార హక్కు ఉద్యమకారుడు కానాల హనుమంతరెడ్డి అన్నారు. బుధవారం సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆయన దండలు వేసి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలోకి దిగడంతో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు కంపుకొడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని ఆయన అన్నారు. ఎంతో ఓపికతో చేసే పనులను పారిశుద్ధ్య కార్మికులు చేస్తూ ప్రజారోగ్యాన్ని పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర వహిస్తున్నరన్నారు. అలాంటి వారికి కనీస వేతనం పెంచేందుకు కూడా ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందికాదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## అణిముత్యాలను అందించిన పగిడ్యాల జిల్లా పరిషత్ పాఠశాల

**పగిడ్యాల, జనవరి 10, ప్రభాతవార్త :** పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఎంతో మంది అణిముత్యాలను అధించిందనీ, ఉపాధ్యాయుల క్రమశిక్షణ, విద్యాబోధన వల్ల ఉన్నతస్థాయిలోకి వచ్చామనీ పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మెళనంలో తమ అభిప్రాయాలను వెళ్లడించారు. స్థానిక జెడ్పీపాఠశాలలో 1998-99 విద్యాసంత్సరంలోచదివిన పూర్వపు విద్యార్థులు 25యేళ్ల సందర్భంగా బుధవారం పెద్ద ఎత్తున ఆత్మీయసమ్మెళనం పూర్వపు విద్యార్థులు మహబూబ్‌భాష, సురేష్ అధ్వర్యంలోనిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు అధ్యక్షతన ఆత్మీయసమ్మెళనం జరిగింది. ఈసందర్భంగా విశ్రాంతప్రధానోపాధ్యాయులు మహానందరెడ్డి మాట్లాడుతూ కనిపించే తల్లిదంద్రులను, గురువులను గౌరవించడం మంచిదన్నారు. కొంతమంది గురువులకు నమస్కారం పెడతారు కానీ తల్లిదండ్రులకు అన్నంపెట్టరనీ, ఖర్చులేని నమస్కారంకావున గురువులకు దేవుళ్లకు పెడతారన్నారు. కానీ జన్మనిచ్చిన తల్లిదండ్రులను బాగాచూసుకోవాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు రాథకృష్ణమాట్లాడుతూ సమాజంలో ఏఒక్కరిని చిన్నచూపుచూడకూడదనీ, అన్నివర్గాలవారిని సమానంగా చూడటం మన కర్తవ్యమన్నారు. ఆత్మగౌరవతంతో ప్రతి ఒక్కరు జీవనంసాగించాలన్నారు. ఇస్మాయిల్ మాట్లాడుతూఒకరిని ఒకరుపోల్చుకోరాదనీ, డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆరోగ్యంగా ఉంటే జీవితం ప్రశాంతంగా కొనసాగుతుందన్నారు. విశ్రాంత హెచ్ఎంసరస్వతమ్మ, విశ్రాంత ఉపాధ్యాయుడు నబీసాహెబ్ మాట్లాడుతూ 25 అనంతరం గురువులను గుర్తుపెట్టుకుని ఆత్మీయసమ్మెళనానికి పూర్వపు విద్యార్థులు ఆహ్వానించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జీవితంలో మరిచిపోలేమన్నారు. పూర్వపు విద్యార్థులు ఓబులేషు, మహాబూబ్‌భాష, సురేష్, లింగస్వామి తిరుపతయ్య మాట్లాడుతూ గురువులు క్రమశిక్షణతో విద్యాబోధన చేసినందువల్లే ఈస్థాయిలో ఉన్నామనీ వారి రుణంతీవితంలోతీర్చుకోలేమనీ వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విశ్రాంత హెచ్ఎం మహానందరెడ్డి, విశ్రాంత హెచ్ఎం సరస్వతమ్మ, అల్లిగుండు హెచ్ఎం ప్రార్థసారథి, కోస్గి ఎంపిపిఎస్ హెచ్ఎం ఇస్మాయిల్, విశ్రాంత ఉపాధ్యాయులు నబీసాహెబ్, దస్తగిరమ్మ, ఎంఎండి ఉమర్. గోనెగండ్ల హెచ్ఎంనాగరాజు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు, రాధిక, ఎం.శ్రీనివాసులు, టి.నారాయణ, శ్రీనివాసులు, జి.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, ఎంఈఓ -2.మురళీమోహన్‌రెడ్డి, హెచ్ఎం కె.మధుసూధనరావు, శ్రీడాక్రీ తోకల పీతాంబరరెడ్డి, కార్యక్రమానికి రూ.30వేలు ఆర్థికసహాయం అందించిన పూర్వపు విద్యార్థియాట ఒబులేసును ఘనంగా సన్మానం చేశారు. విశ్రాతం హెచ్ఎం సరస్వతమ్మ రూ. 5వేలు, విశ్రాంత ఉపాధ్యాయులు నబీసాహెబ్ రూ. 4వేలు పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థికసహాయం అందించి పాఠశాలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాయి. పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మెళనానికి పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులు చెన్నకేశవులు, సిటిఓ సుంకన్న, కోటి, అర్జునస్వామి, లింగస్వామి, అర్జున్, తిరుపతయ్య, రాజ్‌గౌడు, పూర్వపువిద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

**దేవనకొండ, జనవరి 10, ప్రభాతవార్త :** జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సంక్షేమ శాఖ మంత్రి సత్యపాల్ సింగ్ భాగల్‌కు బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్‌గౌడ్ వినతిపత్రం అందచేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి తెలియజేస్తానని తెలిపారు.

## మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**:-ఆర్‌డిటి ఉమెన్ డైరెక్టర్ విశాల ఫెర్రర్**

**సూగూరు(మంత్రాలయం), జనవరి 10, ప్రభాతవార్త:** సమాజంలోని మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఆర్థి ్థకంగా ఎదగాలని ఆర్‌డిటి ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ విశాలఫెర్రర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఆర్‌డిటి తరుపున శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు పురుషులలో కన్నా ఎందులోనూ తక్కువ కారన్నారు. గ్రామంలో ఆర్‌డిటి తరుపున సుమారు 27మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆరు నెలలపాటు ఈశిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశామన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొంది స్వతంత్రంగా జీవించి సమాజంలో గౌరవం, విలువలతో జీవించాలన్నారు. మీ కుటుంబాలలో ఉన్న పిల్లలను బాగా చదివించాలని కోరారు. అనంతరం ఆర్‌డిటి తరుపున గ్రామంలో ఉచితంగా నిర్మించిన 43 గృహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ రామేశ్వరి, ఏటిఎల్ కృష్ణయ్య, గ్రామ ఉపసర్పంచ్‌గోపినాథ్, ఆర్‌డిటి లీడర్లు ఎహెజ్కేలు, సురేష్, ఈరన్న, ప్రభాకర్ గ్రామ పెద్దలు ఆర్‌డిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి విడుదల చేయమంటే అక్రమ అరెస్టులా..!

**ఆలూరు, జనవరి 10, ప్రభాతవార్త :** డిఎస్‌సి విడుదల చేయమంటే అక్రమ అరెస్టులా..అని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా మండిపడ్డారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మైనా మాట్లాడుతూ సిఎం జగన్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట చెప్పి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిఎస్‌సి అభ్యర్థులు అనేకసార్లు నిరసనలు, ప్రదర్శనలు చేపట్టినప్పటికీ స్పందించకపోవడంతో 3వ తేదీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయం ముట్టడించడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రభుత్వంతో తాడో..పేడో.. తేల్చుకోవడానికి సిఎం కార్యాలయ ముట్టడికి వెళ్లిన నాయకులు, నిరుద్యోగులను పోలీసులు చొక్కాలు చించి వారిపై దాడి చేయడం, అరెస్టు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మెగా డిఎస్‌సిని విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సంయుక్త, మండల అధ్యక్షులు గిరిమూర్తిలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ధనుంజయ, మంజు తదితరులు పాల్గొన్నారు.

## జానపద గీతం రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ పొందిన ఈ జ్యోతి

**కర్నూలు విద్య, జనవరి 10, ప్రభుతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో యువజన సర్వీసుల వారి ఆధ్వర ్యంలో ఈనెల 7 నుంచి 9 వరకు గుంటూరు కేఎల్ యూనివర్శిటిలో జరిగిన యువజన ఉత్సవ పోటీల్లో మా కళాశాల విద్యార్థిని ఈ జ్యోతి ఐఐబి, ఎస్‌సి, ఎంపిసిఎస్ జానపద గీతంలో రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి పొంది మహారాష్ట్రలోని నాసిక్‌లో జరుగుతున ్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినందుకు కళాశాల అధ్యక్షులు డా.వి.వి సుబ్రమణ్యం కుమార్, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## జిల్లాలో రెండవ రోజు నిజం గెలవాలి కార్యక్రమం విజయవంతం

**కర్నూలు న్యూసిటి, జనవరి 10, ప్రభుతవార్త:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందిన కుటుంబాలను నారా భువనేశ్వరీ పరామర్శించి వారికి భరోసా కల్పించడం జరిగింది. బుధవారం నిజం గెలవాలని రెండవ రోజు కార్యక్రమం నందవరం, గోనెగండ్ల మండలాల్లో కొనసాగింది. నందవరం మండలం మాచాపురం గ్రామంలో మరణించిన కొండా హనుమంతు భార్య కె పార్వతీకి, ముగతి గ్రామంలో మరణించిన హరిజన నాగరాజు భార్య లలితాంబకు, గోనెగండ్ల మండలం బి ఆగ్రహారం గ్రామంలో సుధాకర్ నాయుడు భార్య రాధమ్మకు, అలువాల గ్రామానికి చెందిన అరెకటిక ఈరన్న భార్య కర్రెక్కకు, ఎర్రబాడు గ్రామానికి చెందిన మృతిచెందిన కౌలుట్లయ్య భార్య లక్ష్మీదేవి కుటుంబాలను నారా భువనేశ్వరీ వ్యక్తిగతంగా కలుసుకొని వారికి ధైర్యం చెప్పి ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున ఆర్థికసాయాన్ని చెక్కురూపేన అందజేశారు. నారా చంద్రబాబు నాయుడ, తెలుగుదేశం పార్టీ మీకు ఎల్లవేలలా తోడుగా అండగా ఉంటుందని భయపడవద్దని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు, బివి జయనాగేశ్వర్‌రెడ్డిలు నారా భువనేశ్వరీ వెంట ఉన్నారు.

## 19న గ్రామ గ్రామనా అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తు సంబరాలు జరుపుకోవాలి - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, జనవరి10, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని స్వరాజ్ మైదానంలో ఈనెల 19వ తేదిన ప్రారంభించనున్న సందర్భంగా ఆ రోజున గ్రామ గ్రామనా అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం నిర్మాణంలో కీలకపాత్ర వహించిన బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన, షెడ్యూల్ తెగల వారికి అన్ని రకాల అభివృద్ధికి తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క విగ్రహాన్ని ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదానంలో మొత్తం 210 అడుగల ఎత్తులో ఏర్పాటు చేస్తున్న పనులు తుది దశకు వచ్చాయని తెలిపారు. ఈనెల 19వ తేదిన ఆ మహనీయుడి విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఆ రోజు గ్రామ గ్రామనా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకోవాలని కోరారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని సామాజిక వర్గాలకు హక్కులను కల్పించి అభివృద్ధిని కాంక్షించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు ఈ సంబరాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, నూర్ బాషా కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ముర్తుజావలి, మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్, జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు అంబటి రవికుమార్‌రెడ్డి, బనగానపల్లె జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, కోవెలకుంట్ల జెడ్పీటీసీ గుద్దేటి వెంకటలక్ష్మమ్మ, బనగానపల్లె ఎంపిపి మానసవీణ, వైస్ ఎంపిపి మంగవరపు లక్ష్మిదేవి, బనగానపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ గరుడ దీవెనమ్మ, భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, కోవెలకుంట్ల సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి, బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి, కోవెలకుంట్ల మండల కన్వీనర్ బివి నాగార్జునరెడ్డి, కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, పట్టణ వార్డుమెంబర్ సురేష్, వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, ఎవరెస్ట్ బాబు, సైకిల్‌షాప్ మహబూబ్ వలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన దాట్ల శ్రీరాముల యాదవ్

**బనగానపల్లె, జనవరి10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన దాట్ల శ్రీరాముల యాదవ్ బుధవారం విజయవాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు లక్ష్మినరసింహయాదవ్, బాలు యాదవ్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోపాటు డీసీసీ ఆధ్వర్యంలో విజయం కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

## ఎస్టీయూ 75వ వజ్రోత్సవ వేడుకలకు తరలిరండి

**ఆదోనిటౌన్, జనవరి10, ప్రభాతవార్త:** ఎస్టీయూ 75వ వజ్రోత్సవ వేడుకలకు తరలిరావాలని ఎస్టీయూ ఏపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి.నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణానికి చేరుకునన ఎస్టీయూ ఏపీ వజ్రోత్సవాల ప్రచార రథానికి ఎస్టీయూ ఏపీ ఆదోని డివిజన్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్టీయూ ఏపీ ఆవిర్భవించి 75 వసంతాలు పురస్కరించుకొని వజ్రోత్సవ వేడుకలు కర్నూలు జిల్లాలో ఈనెల 12, 13వ తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆదోని డివిజన్‌లోని రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఏపీ రాష్ట్ర కౌన్సిలర్ బి.మహాదేవప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు వి.రమేష్‌నాయుడు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.సి.సుంకన్న, పట్టణ జనరల్ సెక్రటరీ భీమరాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఆత్మకూరు జనవరి10, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పేడరేషన్ నాయకులు జోషప్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని 16వ రోజు నిరవదిక సమ్మె చేపట్టి కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా మున్సిపల్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తిమయ్య, నాగన్న, మోహన్, సురేస్, దానమయ్య, కుమారి, రూతమ్మ, జీవరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలు అవసరం

**చాగలమర్రి, జనవరి10, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అందుకే రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ స్థాయిలో యువతీయువకులకు క్రీడల్లో అవకాశం కల్పించడానికి ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపిపి వీరభద్రుడు, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, మండల పార్టీ కన్వీనర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం చాగలమర్రిలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ పోటీలకు మొత్తం 78 జట్లు అర్హత సాధించగా వాటిలో క్రికెట్ జట్లు 17, వాలీబాల్ జట్లు 12, కబడ్డీ 16, బ్యాడ్మింటన్ జట్లు 15 ఈ పోటీలో నిలిచాయి. ఈ పోటీల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ అంశాల్లో రెండేసి మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ పోటీలు ఈనెల 20వ తేది వరకు నిర్వహించనున్నట్లు పీడీ దాదాపీర్ తెలిపారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటయ్య, ఈవో నాగమణి, ఎంఈవో న్యాంతుల్లా, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ, డీవనిపెంట సర్పంచ్ బాలీశ్వరరెడ్డి, వైద్యులు షేక్ ఇమ్రాన్, పీఈటీలు శ్రీనాథరెడ్డి, శ్రీనివాసులు, భారతి, సుమన్, కార్యదర్శులు దస్తగిరి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న అభిరుచి మధు

**నంద్యాల టెక్కె, జనవరి 10, ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలతో నంద్యాల భాజపా అసెంబ్లీ కన్వీనరు అభిరుచి మధు ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల, గోస్పాడు మండలాల్లోని 10వేల మంది మహిళలకు చీరెలు అభిరుచి సేవా సొసైటీ ద్వారా పంపిణీ చేయనున్నారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన అభిరుచి మధు చీరెలు పంపిణీకి ముందుకు రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా క్రిస్మస్ పర్వదినాన పాస్టర్లకు బట్టలు, రంజాన్ పండుగ సమయంలో రంజాన్ తోఫా, తిక్కస్వామి ఉరుసుకు ఆర్థిక సహాయం అందించేవారు. ఈసందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా సేవాకార్యక్రమాలు చేపట్టడానికి తాము ఎప్పుడూ ముందు ఉంటామని ప్రజలకు ఏ అవసరమొచ్చినా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే, ఎంపీలకు అంగన్‌వాడీలకు నిరసన సెగ

**బండిఆత్మకూరు, జనవరి 10, ప్రభాతవార్త:** గత 30 రోజులుగా మండల వా ్యప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. బండిఆత్మకూరు గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కార్యక్రమాలకు వచ్చిన ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిలను రోడ్డుపై బైఠాయించి అంగన్‌వాడీ కార్యకర్తలు, సిపిఐ నాయకులు వారిని అడ్డుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వసంత, శ్యామలమ్మ, ఆనందమ్మలు మాట్లాడుతూ తమను నమ్మి ఓట్లు వేస్తే మహిళా ఉద్యోగులని చూడకుండా వేధింపులకు గురిచేయడం రాష్ట్రప్రభుత్వానికి సరికాదని ఎంపీ, ఎమ్మెల్యేలను అంగన్‌వాడీలు నిలదీశారు. తమను బయపెట్టాలని ఎస్మా చట్టం జీఓనం.2 ప్రభుత్వం తీసుకువచ్చిందని వాటిని వెంటనే రద్దుచేయాలని వారన్నారు. గత 30 రోజులుగా నిరసన చేసు_న్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరించడం దురా ్మర్గమైన చర్య అన్నారు. తమ డిమాండ్లను ఎమ్మెల్యే, ఎంపీకి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే శిల్పా సమస్య పరిష్కారం చేస్తాంలే అని నవ్వుకుంటూ వెళ్లిపోయారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రత్నమయ్య, దేవిడ్, రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు రుక్సానా, ముబినా, రేష్మా, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లకు నోటీసులు అంటించడంపై భగ్గుమన్న అంగన్‌వాడీలు

**మహానంది, జనవరి 10, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ ఇండ్లకు అధికారులు నోటీసులు అంటించడంపై అంగన్‌వాడీ ఉద్యోగులు అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మహానంది తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తవాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. గత 30 కొన్ని రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతియుతంగా చేసు_న్న ధర్నాలు ఒక్కసారిగా వారి ఇండ్లకు నోటీసులు అంటించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత వ్వం ఎస్మా చట్టంలో భాగంగా అంగన్‌వాడీల ఇండ్లకు నోటీసులు అంటించడంపై మండల తహాశీల్దార్‌ను నిలదీశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘ నాయకులు రామచంద్రుడు, అంగన్‌వాడీ టీచర్లు సావిత్రి, ఫాతిమా, పుష్పకళ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**-ఏపీ అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్**

**నంద్యాల, జనవరి 10, ప్రభుతవార్త ప్రతినిధి:** ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషిచేస్తామని ఏపీ అసెంబ్లీ ఎస్టిమేట్ కమిటీ చైర్మన్, పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎస్టిమేట్ కమిటీ సమావేశాన్ని జేసి రాహుల్ కుమార్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. డిఆర్వో పుల్లయ్య, ఏపీ అసెంబ్లీ అసిస్టెంట్ సెక్రెటరీ బిక్షం, సెక్షన్ ఆఫీసర్ కాశిరెడ్డి ఎఎస్ఓ ఉమేష్ చంద్ర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఏపీ అసెంబ్లీ ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పంచాయితీరాజ్, ఇరిగేషన్, వ్యవసాయం, నీటిపారుదల శాఖలకు సంబంధించిన బడ్జెట్ ఎస్టిమేట్స్ అడిగి తెలుసుకుంటూ క్షేత్రస్థాయిలో తలెత్తే ఆర్థిక ఇబ్బందులపై పరిశీలిస్తామన్నారు. పంచాయితీరాజ్ శాఖ ద్వారా నిర్మిస్తున్న రోడ్ల నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అన్ని పనులు ప్యాకేజ్ కాంట్రాక్టుగా ఇవ్వకుండా విభజించి పనులు కేటాయించాలన్నారు.

